ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.10.2023 సమయం 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మాయ మాటలు , డబ్బు మూటలే కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు విమర్శించారు.మంచిర్యాల జిల్లాలో 140 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు.
2. కృష్ణా జాలాల పంపకంపై న్యాయపోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.
3. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు.
4. పేదలు ఆత్మ గౌరవంతో జీవించాలనే సంకల్పంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు.

హరీష్ రావు -మంచిర్యాల పర్యటన...

మాయ మాటలు, డబ్బు మూటలే కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు విమర్శించారు.మంచిర్యాల జిల్లాలో 140 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ఉదయం హాజీపూర్ చేరుకున్న మంత్రి , మండలంలోని పడ్తనపల్లిలో 85 కోట్ల రూపాయిలతో నిర్మించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ తో మండలంలోని 10 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని చెప్పారు. తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్తూ... మత కలహాలు పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏ మాట మీద నిలబడదని , వారు ఇచ్చి హామీలు ఏనాడు

నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ పాలనలో కరువులు, కర్ఫ్యూలు లేవని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న పది స్థానాల్లోనూ బిఆరెస్ విజయం సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పాల్గొన్నారు.

పీటీసీ, మంచిర్యాల

అంబటి రాంబాబు

కృష్ణా జాలాల పంపకంపై న్యాయపోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కృష్ణానది జలాలపై ఉన్న అడ్డంకులను కేంద్ర ప్రభుత్వమే తొలగించాలని కోరారు. ఆంధ్ర రైతులకు అన్యాయం జరగనివ్వమని, త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించి తమ వాదనలు వినిపిస్తామన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జిలాల పంపిణీ విషయంలో... బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కొత్తగా విధి విధానాలు ఇవ్వడం సరికాదని , రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి బొట్టును కూడా వదులుకోబోమని ఈ సందర్భంగా రాంబాబు ప్రకటించారు.

డెస్క్

KTR-కామరెడ్డి పర్యటన

రాష్ట్ర ఐటీ , పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈ రోజు కామారెడ్డి లో పర్యటించనున్నారు. కామారెడ్డిలోని ఇందిరా గాంధీ స్టేడియంలోని ఇండోర్ స్టేడియానికి మంత్రి ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో మొదటిసారి వస్తున్న తారకరామరావుకు భారీ స్వాగతం పలికేందుకు కార్యకర్తలు ఏర్పాట్లు చేశారు.

కామరెడ్డి, పీటీసీ

ఎర్రబెల్లి-వరంగల్

పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఎమ్మారై స్కానింగ్ సెంటర్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంతోపాటు , ఎంజీఎంలో సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ , జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.

పీటీసీ, వరంగల్

MLC కవిత

మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీలను చేర్చేవరకు పోరాటం చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. లండన్ పర్యటనలో ఉన్న ఆమె... విలేకరులతో మాట్లాడుతూ... దేశంలో ఓబీసీలే అత్యధికంగా ఉన్నారని, వారికి బిల్లులో చోటు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు.

డెస్క్

పువ్వాడ అజయ్

పేదలు ఆత్మ గౌరవంతో జీవించాలనే సంకల్పంతో ప్రభుత్వం రెండు పడకల ఇళ్లను నిర్మిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో 11 కోట్ల రూపాయిలతో నిర్మించిన 192 రెండు పడకల ఇళ్లను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మొత్తం 2 వేల 500 ఇళ్లు కట్టించి లబ్ధిదారులకు ఇవ్వగా , 5 వేల మందికి జీవో 58 కింద పట్టాలు అందిచిమన్నారు. రెండు పడకల ఇళ్ళ కేటాయింపులో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ VP గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు.

PTC, khammam

పత్తికొనుగోళ్లు-నల్లగొండ

కేంద్రప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , నల్లగొండ జిల్లాలో జిన్నింగ్ మిల్లులున్న ఏడు చోట్ల వానకాలం సీజన్ పత్తి కొనుగోళ్లు జరపడానికి ఏర్పాట్లు పూర్తి చేసింది. అమ్మే సమయంలో బయోమెట్రిక్ తప్పనిసరి కాబట్టి , రైతులు తమ ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకొని రావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్ సూచించారు.

పీటీసీ, నల్లగొండ

UJWALA YOJANA

పిఎం ఉజ్వల యోజన కింద భూపాలపల్లి జిల్లాలో ఇప్పటివరకు 19వేల మందికిపైగా మహిళలు వంట గ్యాస్ కనెక్షన్లు అందుకున్నారని , అర్హులైన మహిళలందరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని ఆ జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింగరావు ఆకాశవాణికి చెప్పారు.

(BYTE)

Stringer, Bhupalapally

అల్పాహార పథకం-నల్లగొండ

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఈ పథకం అమలు తీరును సమీక్షించిన కలెక్టర్... నిత్యం ఫుడ్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు నిర్వహించాలని , తరచూ మండల విద్యాధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు.

PTC, NALGONDA

RBI- 2000 NOTES

రెండు వేల నోట్ల మార్పిడికి పొడిగించిన గడువు ఈరోజుతో ముగుస్తుంది. రేపటి నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో నోట్లను మార్చుకోవచ్చని ఆర్‌బీఐ ప్రకటించింది. ఇప్పటి వరకు 96శాతం 2వేల రూపాయల నోట్లు బ్యాంకుల్లో డిపాజిట్ చేశారని , మరో 12వేల కోట్ల రూపాయ విలువైన 2వేల రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వుబ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. రేపటి నుంచి ఈ నోట్లను రిజర్వు బ్యాంకులోని 19 కార్యాలయాల్లో మాత్రమే మార్చుకోవడానికి వీలుంటుంది. 2వేల నోట్లను రిజర్వు బ్యాంకు కార్యాలయాలకు తపాలా ద్వారా ఒకసారి 20వేల రూపాయల విలువైన 2వేల నోట్లు మాత్రమే పంపాల్సి ఉంటుంది.
Desk

YEDU PAYALU- MEDAK
మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గా భవానీ మాత సన్నిధిలో ఈ నెల 15 నుంచి 23 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేందర్‌రెడ్డి మొదటి రోజు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తారని ఆయన చెప్పారు.
Desk

వేములవాడ.
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం నుంచి, మూలవాగు వరకు రోడ్డు వెడల్పు పనులకు 35 కోట్ల రూపాయిల నిధులు మంజూరైనట్లు , వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి తారకరామారావుకు, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.
పీటీసీ, సిరిసిల్లా

MMTS
హైదరాబాద్, సికింద్రాబాద్ సబర్బన్‌కు సంబంధించి కొత్తగా నాలుగు ఎంఎంటీఎస్ లోకల్ రైలు సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. సికింద్రాబాద్ , కాచిగూడ నుంచి నడుస్తున్న మూడు

వందేభారత్ రైళ్లకు వీలుగా మేడ్చల్ – లింగంపల్లి, మేడ్చల్ – హైదరాబాద్ స్టేషన్ల మధ్య ఈ రైళ్లను అనుసంధానం చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

PN

NAVADEEP

మాదాపూర్ డ్రగ్స్ కేసులో టాలీవుడ్ నటుడు నవదీప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీచేసింది. ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. గత నెల నార్కోటిక్ బ్యూరో అధికారులు బెంగళూరుకు చెందిన ముగ్గురు నైజీరియన్లతో పాటు ఒక దర్శకుడిని అరెస్టు చేసి, పలు రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణ సందర్భంగా నిందితులతో నవదీప్ సంప్రదింపులు జరిపినట్లు తేలడంతో , ఈడీ నోటీసులు ఇచ్చింది.

Desk

రంగినేని పురస్కారం

రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారానికి కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నట్లు పురస్కార కమిటీ అధ్యక్షుడు రంగినేని మోహన్ రావు తెలిపారు. 2023 సంవత్సర పురస్కారానికి గాను 2021, 2022, 2023 సంవత్సరాలలో ప్రచురితమైన కవితా సంపుటాలను, వచ్చే నెల 15లోగా పంపించాలని ఆయన కోరారు.

సిరిసిల్లా, పీటీసీ

గేట్-2024

ఇంజనీరింగ్ తర్వాత వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో చేరేందుకు , లేదా ఎంటెక్ ప్రవేశాల కోసం నిర్వహించే గేట్- 2024 పరీక్ష దరఖాస్తు గడవును ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ , బెంగళూరు మరోసారి పొడిగించింది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 12 వరకు గేట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని ట్వీట్ చేసింది. కాగా , గేట్-2024 పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగుతాయి.

ట్విటర్

GST: 52వ GST మండలి సమావేశం ప్రస్తుతం New Delhiలో జరుగుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. రాష్ట్రాలు , కేంద్ర ప్రాంతాల ఆర్థిక మంత్రులు, కేంద్ర రాష్ట్రాల ఉన్నతాధికారులు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కూడా హాజరవుతున్నారు.

--ఎన్.ఎస్.డి